## ప్రతి ఒక్కరికీ పరిశుభ్రత ముఖ్యం: డాక్టర్ లక్ష్మీప్రియ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రతి ఒక్కరికీ పరిశుభ్రత ఎంతో ముఖ్యమని డాక్టరు లక్ష్మీప్రియ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లోని విద్యార్థినిల కు "ఆరోగ్యం - వ్యక్తిగత సమస్యలు - పరిస్కార మార్గం" అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లక్ష్మీప్రియ మాట్లాడుతూ విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్‌కి బంగారు బాటలు వేసుకోవడం, ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యమన్నారు. నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు, ప్రతి రోజూ గ్రుడ్డు, పాలు తీసుకోవడం పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి విద్యార్థిని ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి విద్యార్థి దశ నుండి పునాది వేయాలని కోరారు. పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బాలనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వైద్యులను సంప్రదించి ఆరోగ్య సమస్య లను పరిష్కారం చేసుకుని, ఆరోగ్యకరమైన కళాశాలను నెలకొల్పేందుకు తోడ్పాటు అందించాలన్నారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రోజుకి కనీసం 5 లీటర్ల మంచి నీరు త్రాగడం అలవరచుకోవాలన్నారు. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ తో రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పై దృష్టి పెట్టడం సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, అధ్యాపకులు యశోద, ప్రవళిక, రెడ్డెమ్మ, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో నిత్యఅన్నదానం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయ పేట మండలం లోని గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గండి దేవస్థానానికి దగ్గరలో భక్తుల వద్ద వంద, యభై వసూలు చేసి కాశి నాయన పేరుతో నిత్య అన్నదానం చేయిస్తున్నారన్నారు. లక్షలకు లక్షలు రాబడి ఉన్న గండి దేవస్థానంలో మాత్రం నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించకపోవడం ఎంతవరకు సమంజసమో దేవస్థాన అధికారులకే తెలియాలన్నారు. అంతే కాకుండా ఏటా 4 కోట్ల ఆదాయం ఉండి కూడా నిత్య అన్నదానానికి భక్తులు ఇచ్చిన విరాళాలు 1.5 కోట్ల రూపాయలు ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. అధికారులు స్పందించి గండి క్షేత్రం లో నిత్య అన్నదానం ప్రారంభించాలి అని బీజేపీ డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై భవిష్యత్తు కార్యాచరణ కుడా ప్రకటిస్తామ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుస్మా, బీజేవైమ్ జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, పద్మా రవితేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ సభ్యుడిగా హిదాయతుల్లా

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ (విజిలెన్స్) కమీషన్ సభ్యుడి ఎన్నికయిన సయ్యద్ హిదాయతుల్లా ఎన్నికయ్యారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. కమలాపురం ఎమ్మెల్యే రవీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ (విజిలెన్స్) కమీషన్ సభ్యుడి సయ్యద్. హిదాయతుల్లా (యస్ఆర్‌టి). ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డిని ఘనంగా శాలవాలతో సన్మానించి ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. అనంతరం రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ సభ్యుడు హిదాయతుల్లా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర విజిలెన్స్ కమీషన్ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర సియం జగన్మోహన్ రెడ్డి. ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) ఫారూక్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం సీఐగా బాధ్యతలు చేపట్టిన సత్యబాబు

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం సిఐగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన పి.సత్య బాబు గతంలో కడప నిఘా వర్గంలో పనిచేశారు. అనంతరం బదిలీపై కమలాపురం సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ రవీంద్రనాథ్ రెడ్డి మరొక చోటికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ పి. సత్యబాబు మాట్లాడుతూ శాంతి భద్రతలకు వ్యతిరేకంగా కార్య కలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమై న చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు అంతకుముందే స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య స్టేషన్ సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

## విమెన్ అండ్ చైల్డ్ ప్రీవెన్షన్ సెల్ జిల్లా చైర్ పర్సన్‌గా రీనాజోస్

విశాలాంధ్ర-కడప :హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా,నేషనల్ చైర్మన్ తాల్లూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు కడప సిటీ, మరియపురం నుంచి ఓ సామాజిక సేవా కార్యకర్తగా పేరొందిన బుడ్డాయాపల్లె రీనా జోస్‌ను విమెన్ అండ్ చైల్డ్ ప్రీవెన్షన్ సెల్ కు జిల్లా చైర్ పర్సన్ గా నియమిస్తున్నట్టు ఏపీ, తెలంగాణ స్టేట్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. బి రీనా జోస్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు, బాల బాలికలకు చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి నన్ను జిల్లా చైర్ పర్సన్ గా నియమించిన నేషనల్ చైర్మన్ తాల్లూరి ప్రసన్న కుమార్, ఏపీ, తెలంగాణ స్టేట్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ దాసరి నవీన్‌కి, ఎడ్యుకేషన్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాశీబట్ల భాస్కర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## బ్రహ్మంసాగర్ లీకేజీ మరమ్మత్తులు చేపట్టండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు లీకేజ్‌కు సంబంధించిన మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బ్రహ్మంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు లీకేజి చాలాచోట్ల ఏర్పడుతుందని ప్రభుత్వం స్పందించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం బ్రహ్మంసాగర్‌లో 15.8టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. గత ఏడాది చేసిన మరమ్మత్తు పనుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. గత ఏడాది కొంత ప్రదేశంలో మాత్రమే లీకేజీ ఉండగా ప్రస్తుతం అధిక ప్రదేశాలలో లీకేజీ అధికమవుతుందన్నారు. ప్రాజెక్టు లీకేజీ అధికంగా ఉన్న అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిపుణుల ద్వారా అధ్యయనం చేసేంతవరకు బ్రహ్మంసాగర్‌కు వచ్చే నీటికి నిలుపుదల చేయాలన్నారు. ఆయన వెంటనే బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం, ఈశ్వరయ్య ఉన్నారు.

# ఇంటిముందుకే రేషన్‌వాహనం

### వాహనానికి జీపీఎస్- వీఆర్ఓల నిఘా- కార్డుదారులకు సౌకర్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం వాహనాల ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్న అంశంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం నడుస్తున్న వాహనాలు కార్డుదారుల ఇళ్ల వద్దకు వెళ్లకుండా కొన్ని ప్రాంతాలను ఎంచుకొని వాహనాలను అక్కడే నిలిపి ఆయా ప్రాంతాల కార్డుదారులకు సరుకులను అందిస్తున్న నేపథ్యంలో ప్రతి లబ్దిదారుడి ఇంటి ముందుకే వాహనం వెళ్లేలా నిర్ణయం తీసుకుంది. సదరు మొబైల్ వాహనాలకు జీపీఎస్ పరికరాన్ని అమర్చి వాటి కదలికలపై వీఆర్ఓల ద్వారా నిఘా ఉంచనుంది. వచ్చేనెల నుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంచుకొని ఈ విధానాన్ని అమలుచేయాలని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు పూర్తి వివరాలను రెవెన్యూశాఖ ద్వారా ప్రభుత్వం స్వీకరించింది. పక్క వీధి లేదా వీధి చివర వాహనాన్ని ఉంచి రేషన్ ఇచ్చే విధానం ప్రస్తుతం అమలులో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇళ్ల వద్దకే రేషన్ అనే ప్రభుత్వం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరకపోవడంతో ఈ విధానాన్ని ప్రక్షాళన చేయాలని భావించి ఆ మేరకు తాజాగా కార్డుదారుని ఇంటి ముందుకే మొబైల్ వాహనం తప్పనిసరిగా వెళ్లి రేషన్ ఇచ్చేలా చర్యలకు ఉపక్రమించింది. నూతన విధానం ద్వారా కార్డుదారులు పక్కకు పరుగులు తీయాల్సిన బాధ తప్పుతుందని చెప్పవచ్చు.

**వివరాలు ఇచ్చాం - తాహసీల్దార్:** ఉన్నతాధికారులు కోరిన మేరకు మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీకి సంబంధించి వివరాలు అందజేశామని ఎర్రగుంట్ల మండల తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అయితే పూర్తిస్థాయిలో తమకు ఇంకా ఉత్తర్వులు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే ఆ మేరకు

## తులసిరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి: నీలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత మూడు సంవత్సరాలు విశేష సేవలు అం దించిన డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాష్ట్ర మీడియా సోషల్ మీడియా చైర్మన్‌గా పదోన్నతి కల్పించడం, పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యుడిగా తీసుకోవడం, కోఆర్డినేషన్ కమిటీలో సభ్యుడిగా తీసుకోవడంతో తులసిరెడ్డి బాధ్యతలు మరింత పెరిగాయని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డిలు అన్నారు. శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలతో పంచుకుంటున్న తులసి రెడ్డికి ఇది మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రాముఖ్యత పెరిగిందని, సోషల్ మీడియా బాధ్యతలను తులసి రెడ్డికి అప్పగించడం పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. తులసి రెడ్డికి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు అభిలషించారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తులసి రెడ్డికి సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు మధు రెడ్డి, ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్ఎమ్‌పి వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పులివెందుల: గ్రామీణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యసేవలందిస్తున్న ఆర్ఎమ్‌పిల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపన్నరాయల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు కడపలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యక్షులు మహదేవరెడ్డి, రంగయ్యలు వివరించారన్నారు. గతంలో ఆర్ఎమ్‌పి. వైద్యుల సమస్యలను గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2009లో ఉమ్మడి రాష్ట్ర గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణకు జీవో నెంబర్ 429ని జారీచేశారన్నారు. అనంతరం కమ్యూనిటీ పారామెడికల్ ఆర్ఎమ్‌పిల కోసం శిక్షణ తరగతులు ప్రారంభించారని అయితే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అకాల మరణంతో మధ్యలోనే శిక్షణా తరగతులు నిలిచిపోయాయన్నారు. ఆ తర్వాత అధికారం చేపట్టిన ముఖ్యమంత్రులు ఎవ్వరూ ఆర్ఎమ్‌పిల గురించి ప్రస్తావించలేదన్నారు. కాగా ఆర్ఎమ్‌పి వైద్యులకు గుర్తింపు కల్పిస్తానని ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీనిచ్చారన్నారు. తిరిగి తాము ఒక సందర్భంగా ఇడుపులపాయకు వెళ్లి జగన్‌కు వినతిపత్రం కూడా అందజేశామన్నారు. గ్రామీణ వైద్యులు రక్షణ లేని జీవనం విధానాన్ని ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తారని తాము ఆశిస్తున్నామన్నా రు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన 429 జీవోను పునరుద్ధరించి గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే నిలిచిపోయిన శిక్షణ తరగతులను పునః ప్రారంభించి తగు న్యాయం చేయాలని, అలాగే 108, 104 విలేజ్ క్లీనిక్‌లలో తమను వినియోగించుకోవాలని ఆయన సీఎంకు మనవిచేశారు.

## పలు ముస్లిం కుటుంబాలు బీజేపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ మండలం లింగాపురం గ్రామంలోని పలు ముస్లిం కుటుంబాలలోని యువకు లు, మహిళలు శుక్రవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, దేశ ప్రజల్లో కుల మత తారతమ్యాలు లేకుండా జాతీయ భావం పెంపొందించేందుకు మోడి చేస్తున్న కృషి, బీజేపీ భావాలు నచ్చి పార్టీలో చేరారు. ప్రొద్దుటూర నియోజికవర్గంలో గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీజేపీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని వారు తెలిపారు. అంతేకాక ఇప్పటి వరకు కనీవిని ఎరుగని రీతిలో దేవ సమస్యలను పరిష్కరించి ప్రజాభివృద్ధికి పాటుపడుతున్న పార్టీ బీజేపీ ఒకటే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సుబ్రమణ్య, రాజుపాళెం మండల అధ్యక్షులు రామసుబ్బ య్య, రాజుపాళెం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లిశ్వరమ్మ, సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషయన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : గంగనపల్లి సెక్రటేరియట్ నందు 104డాక్టర్ రంగలక్ష్మి అధర్యంలో వైద్య సేవలు 35మందికి అందించారు. ఈ కార్యక్రమం ఎలా జరుగుతుంది అని బద్వేల్ రెవిన్యూ డివిజన్ డిప్యూటీ డియంహెచ్ ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి ఈకార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నకు ప్రజలు, గర్భవతులు, షుగర్, బీపి, ఇతర జబ్బులు వున్న అందరు హాజరు అయ్యే విధంగా చూడాలని మిడ్ లవల్ హెల్త్ ప్రొవైడర్ /సి హెచ్ ఓ లక్ష్మి ప్రసన్నను, సచివాలయం ఏయన్‌యం స్రవంతిని ఆదేశించారు. అబ్జర్వర్, ఆశాలు తప్పకుండ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 6మంది గర్భవతులకు రక్త పరీక్షలు చేసి అనీమియా వున్న గర్భవతులకు ఐరన్, కాల్షియమ్ మాత్రలు ఇవ్వడం జరిగింది. గ్రామంలో వున్న బాలింతలు, గర్భ వతులు అందరు ఈ కార్యక్రమంలో హాజరు అయ్యేవిధంగా చూడలని డాక్టర్ చంద్ర హాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో సచివాలయం ఏ యన్ యం స్రవంతి, బెడెడ్ పేషెంట్స్ వివరాలు డాక్టర్ చంద్రహాసరెడ్డి గారికి తెలియజేసారు. బెడెడ్ పేషెంట్స్ కు వారి ఇంటి వద్దనే వైద్యం అందించారు. ఈ కార్యక్రమం లో మిడ్ లవల్ హెల్త్ ప్రొవైడర్ సి హెచ్ ఓ లక్ష్మి ప్రసన్న, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ, 104వాహనం డ్రైవర్ రవి, ఆశాకార్యకర్త సునీత, ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన కూలి రేట్లు అమలు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : సివిల్ సప్లయ్ హమాలీల కూలి రేట్లు పెంచడం కోసం ఆందోళన సందర్భంగా ఒప్పుకున్న రేట్లు తక్షణము అములులోకి తీసుకొచ్చేం దుకు జీవో విడుదల చేయాలని సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక పౌరసరఫరాల జిల్లా మేనేజర్ అర్జున్ రావు గారికి కొంత సమయం తర్వాత జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై ఎమ్మాలి వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎల్ నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా, సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరి, మురారి లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ధరలు రోజు, రోజుకు పెరుగుతున్న హమాలీల కూలిలు మాత్రం చట్ట బద్ధంగా రెండేళ్లుగా పెంచాల్సి ఉండగా 10 నెలలుగా పెంచకుండా తీవ్రనిర్లక్ష్యం మూలంగా హమాలీల ఆందోళన ఫలితంగా కూలి రేట్లు పెంచి జీవో విడుదల చేయకపోవడం బాధాకరంగా ఉందన్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం విడనాడకపోతే లోడింగ్, అన్ లోడింగ్ పనులు బంద్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన నాయకులు శరత్, శ్రీకాంత్, నాగయ్య, ప్రతాప్, రాజశేఖర్, రామ్మోహన పాల్గొన్నారు.

## మల్టీమీడియా టెక్నాలజీ పై అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్, సిఎస్ఐ చాప్టర్, కల్చరల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో మల్టీ మీడియా టెక్నాలజీ ఇన్ క్రియేటివ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులకు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని శుక్రవారం కెఓఆర్ సభా సమావేశం నందు నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన డేవిడ్ ధర్మరాజ డైరెక్టర్ మల్టీ మీడియా బెంగళూరు వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో సాంకే తిక సామర్థ్యం చాలా ముఖ్యమైన భాగమన్నారు. సృజనాత్మకత ఆలోచన, సమర్థ వంతమైన కమ్యూనికేషన్, ఆత్మవిశ్వాసం, వృత్తిపరమైన బాధ్యత, పరిణతి వంటి, వైఖరిలను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో స్టూడెంట్స్ అకాడమిక్స్ డీన్ డాక్టర్ వీ. ఆదినారాయణ రెడ్డి, సిఎస్ఐ చాప్టర్ కోఆర్డినేటర్ ఏ. రాంప్రకాశ్ రెడ్డి, కెరీర్ డెవలప్మెంట్ సెల్ సమన్వయ కర్త కె.ఈశ్వర్ రెడ్డి, పి.రాజేంద్ర కుమార్ కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ బి.వీరశంకర్, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-వేముల: చట్టాలపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీశక్తి భవన్‌లో శుక్రవారం లింగ ఆధారిత వివక్షత జాతీయ ప్రచారం కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లింగ వివక్షతను గృహహింసను ఎదుర్కొనాలంటే మహిళలు చట్టం పైనా అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. మహిళలు ఆచారాలు సాంప్రదాయాలు కట్టుబాట్లు వేషధారణ పలు రకాలైన అంశాలు మహిళల పట్ల హింసను ప్రేరేపించడానికి కారణం అవుతున్నాయని వెల్లడించారు. ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల బాలికల పెంపుదల, సంరక్షణలో అనునిత్యం వారిని లింగ వివక్షతపైనా చైతన్యం చేస్తూ సమాజం పట్ల గౌరవంగా జీవించే విధానాన్ని నేర్పించాలన్నారు. డీఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ లింగ వివక్షత పైన జాతీయ ప్రచార కార్యక్రమం నవంబర్ 25 తేదీ నుండి డిసెంబర్ 23వ తారీకు వరకు ఒక ఉద్యమం లాగా మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించాలన్నారు. గ్రామంలో యువతను గ్రామ పెద్దలను కలుపుకొని తోటి సమాజాన్ని లింగ వివక్షత రూపు మాపడానికి చైతన్యం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. సమాజంలో జెండర్ అసమానతలు అడ, మగ అనే బేదాభిప్రాయం లేకుండా భారత రాజ్యాంగం హక్కులు, చట్టాలు, కోర్ట్ లు రక్షణ కల్పిస్తాయని తెలిపారు. ఆడపిల్లల పైన అత్యాచారాలు,బాలికల అక్రమ రవాణా లైంగిక వేధింపులు మహిళలపై హింస, అశ్లీల చిత్రాల ప్రదర్శన,స్త్రీల పైన అత్యాచార కేసులు, మద్యం మత్తులో మనుషులమని మరిచిపోయే సమాజం నుండి మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు,ఆత్మరక్షణ పద్ధతులను గురించి వివరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి సావిత్రి జిలాని భాష నాగేశ్వరమ్మ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సురేంద్ర రెడ్డి వివిధ శాఖల అధికారులు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

**వేంపల్లెలో:** లింగవివక్షతలేని సమాజ నిర్మాణమే ధ్యేయమని వేంపల్లె మండల సమాఖ్య అధ్యక్షురాలు సులోచన పేర్కొన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయం వద్ద స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి లింగ వివక్షతకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుని సంఘ విద్రోహ శక్తుల నుంచి రక్షణ పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీంద్రనాధరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, ఏపీఎమ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రక తప్పిదం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఏపీలో తెలుగ మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రక తప్పిదమని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులకు ఒక్క పూట కూడా కడుపు నిండా తిండి పెట్టలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనా..అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆయన మాట్లాడుతూ గురువారం కడప జిల్లా బ్రహ్మంగారిమఠం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం కింద వండిన నాసిరకం సాంబారన్నం తినలేక 4 కిలోమీటర్ల దూరంలో గల అచలానంద ఆశ్రమంలో భోజనం చేసి, స్కూల్ కు రావడం దురదృష్టకరమన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వెలిబుచ్చారు. 3,4,5 తరగతులను ప్రాథమిక విద్య నుండి వేరుచేసి హైస్కూల్ విద్యలో విలీనం చేయడం పిచ్చి తుగ్లక్ చర్యగా తులసిరెడ్డి అభిప్రాయపడ్డారు. దీని వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి, ప్రైవేటు పాఠశాలల్లో పెరిగిందన్నారు. 2021-22 విద్య సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విధ్యార్థుల సంఖ్య 45.71 లక్షలు, 2022-23 లో 41.24 లక్షలు.. దాదాపు 4.47 లక్షల వరకు విధ్యార్థుల సంఖ్య తగ్గిందని చెప్పారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో 2021-22 లో 24 లక్షలు, 2022-23 లో 29.10 లక్షలు.. దాదాపు 5.10 లక్షల వరకు విధ్యార్థుల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. అంతేకాకుండా పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం ఒక చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. రాబోవు రోజుల్లో ఈ ప్రభుత్వానికి పతనం తప్పదని జోస్యంచెప్పారు.

## నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చడం దారుణం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత నాలుగు రోజులుగా కడప 26వ డివిజన్ మాసా పేట లో 100 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను నగర పాలక సంస్థ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మునిసిపల్ కార్మికుల ఇల్లను కూల్చడం దారుణమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాన్నం మాసాపేటలో కూల్చిన ఇళ్ల బాధితులను పరామర్శించారు. ఇక్కడ ప్రజలు కూలి నాలి చేసుకొని చెత్తలో పని చేస్తూ నిర్మించుకున్న ఇళ్ళను కూల్చడం దారుణమన్నారు. ఈ రోడ్డుపై ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేదు, ఎటువంటి ఆఫీసులు కానీ, ఫ్యాక్టరీలు, కానీ హాస్పిటల్స్ కానీ రద్దీతో కుడినవి ఏవి లేవన్నారు. వీరు మునిసిపల్ కార్మికులు అని వీరికి చుట్టుపక్కల ఎక్కడ కూడా కనీసం బాడుగకు ఇల్లు ఇవ్వడం లేదు. పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారు ఎక్కడ ఉండాలి అని శ్రీనివాస రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికీ పట్టా చేసి మూడు సెట్లు స్థలం ఇచ్చి, వారికి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, తెదేపా సీనియర్ నాయకులు చవలముడి శంకర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంపీ సురేష్, ఎస్సి సెల్ నగర అధ్యక్షుడు ఇల్లూరు ఓబులేష్, బీసీ సెల్ నాయకులు యటగిరి రాంప్రసాద్, భాస్కర్, 5వ డివిజన్ ఇంచార్జ్ కొమ్మలపాటి సురేష్, ఎస్సి సెల్ కార్యదర్శి బిల్లా నవీన్, టి.ఎన్.ఎస్.ఎఫ్. నగర అధ్యక్షుడు అనిల్, ఎస్సి సెల్ నగర ప్రధాన కార్యదర్శి మద్దూరు రాయుడు, వరప్రసాద్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్, ఖాజాపీర్, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలతో వాజ్‌పేయ్ నగర్ కూల్చివేత తహసీల్దార్ నజీర్‌ఆహ్మద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కోర్టు ఆదేశాలతో వాజ్‌పేయ్ నగర్‌ను కూల్చివేత కార్యక్రమం చేపట్టారని తహసీల్దార్ నజీర్ ఆహ్మద్ తెలి పారు. శుక్రవారం ఉదయం తహసీల్దార్ నజీర్ ఆహ్మద్‌తో పాటు అధికారులు, పోలుసు శాఖ అధికారులు వాజ్‌పేయ్ నగర్ చేరు కొని కూల్చివేత కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా తహ సీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల మేరకే వాజ్ పేయ్ నగర్ కూల్చివేస్తున్నట్లు తెలిపారు. కూల్చివేతను బాధితులు అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను కోర్టు ఉత్తర్వులు అమలుచేయడం అధికారులను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. తమకు నివాసయోగ్యంగా ఉండేందుకు ఎమ్మెల్యే షెల్టర్ ఏర్పాటు చేస్తానని తెలిపారని అయినా ప్రస్తుతం తాము రోడ్డుపై పడ్డామని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## మహిళా హక్కులను సాధించుకుంటాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మహిళల హక్కులు, భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలు బాగలేవని ఐక్యంగా ఉద్యమించి మహిళా హక్కులను సాధించుకుం టామని మండల ఏరియా సీపీఐ మహిళా కార్యదర్శి పాలకొండమ్మ అన్నారు. శుక్రవారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు కావస్తున్నా మహిళలపై హింస, హత్యలు, అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయని ఇది సిగ్గుచేటన్నారు. సమాజంలో మృగాళ్ల అకృత్యాలకు విద్యావంతులైన మహిళలు సైతం హింస కు గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. మహిళల హక్కులను అమలు చేయడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ రంగంలో ఎంతో మంది మహిళలు పనిచేస్తున్నారని వీరికి ప్రభుత్వం అండగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను చట్టసభల్లో అమలు చేయాలని తద్వారా మహిళలకు సమాజంలో భద్రత ఉంటుందన్నారు.

## ఉక్కు ఫ్యాక్టరీ కోసం మలిదశ ఉద్యమానికి శ్రీకారం

విశాలాంధ్ర-బద్వేల్ : రాయలసీమ నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు కడప ఉక్కు ఫ్యాక్టరీ పునాదిరాళ్లకే పరిమితం చేశారని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9 నుంచి 13 వరకు కన్నెతీర్థం నుంచి కడప కలెక్టరేట్ వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాదయాత్ర చేస్తున్నారని ఈ పాదయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య పాల్గొంటారని బద్వేల్ పట్టణంలోని ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రవీంద్ర భాష, మస్తాన్, ఈశ్వర్, పెంచలయ్య పాల్గొన్నారు.

# విశాలాంధ్ర
## వైఎస్ఆర్ కడప జిల్లా



### మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**విశాలాంధ్ర-కడప క్రైం :** 2003 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కె.కొండ య్య సిద్దవటంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. బాధిత హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకునేందు కు 2003 బ్యాచ్‌లో ఎంపికై విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తిచేసిన కడప, చిత్తూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని హైదరా బాద్, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు తమ వంతు సాయంగా రూ. 1,82,000 నగదును సేకరించారు. స్నేహితుల ద్వారా పోగు చేసిన మొత్తం నగదును కొండయ్య ఇద్దరు పిల్లల పేరు మీద ఫిక్సెడ్ డిపాజిట్ గా బ్యాంకులో వేయాలని నిర్ణయించారు. బ్యాంక్ ఎఫ్.డి బాండ్లను ఎస్పీ చేతుల మీదుగా బాధిత కానిస్టేబుల్ సతీమణి కె.సుభాషిణి కి అందజేశారు.

# లీజుదారులపై చర్యలు తీసుకోవాలి

**మార్కెట్ యార్డులో వ్యవసాయేతర ఉత్పత్తులను అనుమతిస్తే సహించం: ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిచంద్ర**

**విశాలాంధ్ర-కడప రూరల్ :** కడప మార్కెట్ యార్డులో నిబంధనలు ముల్లంగించి కోల్డ్ స్టోరేజీ నిర్మించ తలపెట్టిన లీజు దారులపై చర్యలు తీసుకొని లీజు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం కడప మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు వరకు నిలువ చేసుకునే వెసులుబాటు ఉండాలన్నారు. కానీ కడప మార్కెట్ యార్డు వ్యవసాయేతర వాణిజ్య ఉత్పత్తులు నిలువ చేసుకోవడానికి అనుమతిలిస్తూ వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు నిరాకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద పసుపు కొనుగోలు కేంద్రంగా పేరుగాంచిన కడప మార్కెట్ యార్డులో వ్యాపారుల కోసమని లీజు ప్రాతిపదికన స్థలాలు ఇచ్చి, కమీషన్ ఏజెంట్లు గా ఉండేందుకు అనుమతించి రూములలో కేవలం పసుపు వేరుశనగ పొద్దుతిరుగుడు పంటలు కొనుగోలుకు మాత్రమే అనువదించాలన్న షరతులను కొంతమంది ఉల్లంఘించి ఆ స్థానంలో కోల్డ్ స్టోరేజీ నిర్మించుకునే ప్రయత్నం చేయడాన్ని పసుపు వ్యాపారస్తులు వ్యతిరేకించేంత వరకు మార్కెట్ కమిటీ అధికారులు ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. కడప మార్కెట్ యార్డు వారు నిర్మించిన ఫ్రూట్ మార్కెట్ రూములు బాడుగకు కేటాయించినప్పటికీ ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు మార్కెట్ యార్డులో కేటాయించబడిన రూములన్నిటిపై విచారణ జరిపించి నిబంధనలు అతిక్రమించిన వారి లీజు రద్దు చేయడంతో పాటు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయేతర ఉత్పత్తులను అనుమతిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు బాలచంద్ర నాయుడు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

### రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**విశాలాంధ్ర-దువ్వూరు :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ దేవసాగర్ పేర్కొన్నారు. దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తులను త్వరగా గుర్తించి వారికి సరైన మందులు అందిం చాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

### రాష్ట్ర స్థాయి తాళ భజన పోటీలు

**విశాలాంధ్ర-రాజుపాళెం :** జిల్లాలో ప్రసిద్ధి గాంచిన రాజుపాళెం మండలంలో ఉన్న వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగే శ్వర స్వాముల ఆలయాల్లో రెండు తెలుగు ఉభయ రాష్ట్ర స్థాయి తాళ భజన పోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి తెలిపారు. వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబరు. నెల 5వ తేదీన సోమవారం హనుమత్ వ్రతాన్ని పురష్కరించుకొని ఈ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు, దాతల సహకారంతో పోటీల్లో గెలుపొందిన భజన బృందాలకు నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు.

### ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి

**విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె :** మండలంలోని ప్రజలం దరితో మమేకమై విధులను నిర్వహించాలని కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి అన్నారు. గురువారం ఆయన వీరపునాయునిపల్లె పోలీస్టేషన్ న న్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథరెడ్డి, ఎస్ఐ రాజారమేష్, ఎఎస్ఐలు రమణ, రమేష్ పాల్గొన్నారు.

### ఆధార్ మొబైల్ క్యాంపు

**విశాలాంధ్ర-రాజుపాళెం :** మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామంలోని సచివాలయంలో శుక్రవారం ఆధార్ మొబైల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఎం పీడీఓ సయ్యదున్నీసా గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. అందులో ఆధార్ కార్డు అప్డేట్, సెల్ నంబరు లింక్, అడ్రస్, పేర్లలో అక్షరాల తప్పులు, డేట్ ఆఫ్ బర్త్, వేలిగుర్తులు తదితర ఆధార్ సేవలు చేయనున్నట్లు చెప్పారు. మండలంలోని ఆయా గ్రామస్తులంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలి

**విశాలాంధ్ర-ఖాజీపేట :** పేదలకు రాష్ట్ర ప్రభుత్వం భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మైదుకూరు కడప రోడ్డులోని షాదీఖానాలో ఆ సంఘం 6వ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ భూములందకుండా రాజకీయ నాయకులు, ధనవంతులు వందల ఎకరాలను ఆక్ర మించుకుంటున్నారని విమర్శించారు. అన్యాక్రాంత మైన భూములను స్వాధీనం చేసుకోవడంలో రెవెన్యూ యంత్రాంగం, ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

### ఆర్‌బికెలలో రైతుల వివరాలు

**విశాలాంధ్ర-బి.కోడూరు :** మండలంలోని అన్ని రైతుభరోసా కేం ద్రాల్లో ఖరీఫ్-22కు సంబంధించిన పంట నమోదు చేయించుకున్న రైతుల వివరాలను ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి టి.కౌశిక తెలిపారు. గురువారం ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు ధృవీకరణపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేయిం చుకున్న రైతులందరూ వారి రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి క్రాప్ బుకింగ్ పత్రాలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సున్నావడ్డీ పంట రుణాలకు సంబంధించి ఈ నెల 28వ తేదీన రాయితీని అర్హులైన రైతులకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీపీఆర్ అర్హుల జాబితాలను ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.

### రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-చక్రాయపేట :** చక్రాయపేటలోని ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ క్యాంపు కార్యాలయంలో గురువారం భూమిరెడ్డి వెంకటలక్ష్మి, హేమంత్ కుమార్ డ్డిల సహకారంతో కడప బోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రముఖ కాంట్రాక్టర్ ఎస్.శి వకుమార్ రెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి 30 మంది ఎస్ఆర్కి కన్‌స్ట్రక్షన్ ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.

### సీఐను కలిసిన ఖాదర్ బాషా

**విశాలాంధ్ర - కమలాపురం :** కమలాపురం నూతనంగా సీఐ సత్యబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా స్థానిక సీఐ సత్యబాబు గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన అంతకు ముందే శాలవాలతో ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవిశంకర్ యాదవ్ టీడీపీ నాయకులు. పాల్గొన్నారు.

### 27న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-పుల్లంపేట :** మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లి సచివాలయంలో ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ ఆదివారం వరకు ఎనిమిది రోజుల పాటు చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, టంగుటూరు చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైసిపి నాయకులు కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటిచికిత్స సేవ ఉత్తర అమెరికా తెలుగు సమితి, డాక్టర్ టంగుటూరి సంజీవరెడ్డి ఉచితంగా చేయిస్తున్నారన్నారు. వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. చికిత్సకు వచ్చిన వారికి ఆపరేషన్ ఐఒఎల్ లైన్స్, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇస్తామన్నారు. బిపి, షుగర్ ఇతర వ్యాధులు ఉన్నవారు కంటి చికిత్సకు వచ్చేటప్పుడు వారి వెంట వారు వాడే మందులు తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. కంటి చికిత్స జరిగిన తరువాత రెండు గంటలలో ఇంటికి వెళ్లవచ్చునని తెలిపారు. ఈ ఉచిత చికిత్సను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### భారత రాజ్యాంగాన్ని రక్షిద్దాం: ఎస్ఐ హాజీవలి

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** సమష్టిగా, బాధ్యతగల పౌరులుగా మనందరం కలిసి భారత రాజ్యాంగాన్ని రక్షిద్దామని ఎస్ఐ హాజీవలి పిలుపు నిచ్చారు. పులివెందుల పట్టణంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని కడప నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నాగార్జున ఎక్సలెన్స్ హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పూలంగళ్ల వరకు కొనసాగింది. భారత రాజ్యాంగ విశిష్టతను హాజీవలి వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కుమార్, సేవా సమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర-పులివెందుల:** పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) విద్యార్థులకు నైతిక మానవ విలువలు అన్న అంశంపై వ్యాస రచన పోటీలు శుక్రవా రం నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతగా మొదటి నాలుగు బహుమతులను సాధించిన విద్యార్థులకు మెమెంటోతో పాటు జిప్ ఫైల్స్ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరవ మానవత సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడూ మంచి ప్రవర్తన తో మెలగాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు ఏ రోజు బోధించిన పాఠాలను అదే రోజు నేర్చుకోవాలన్నారు. అన్నిటి కంటే విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమన్నారు. క్రమశిక్షణతో మెలిగే ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలను చేరుకోగలరని వారు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ప్రభాకర్, సభ్యులు డివి కొండారెడ్డి, జి చంద్రశేఖర్ రెడ్డి, యుకె నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీపీపీ కార్మికులకు పలు సంఘాల మద్దతు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) గత నాలుగు రోజులుగా ఉద్యమబాట పట్టిన కాంట్రాక్టు కార్మికు ల కు పరిశ్రమలోని పలు కార్మిక సంఘాలు మద్దతు తెలిపారు. శుక్రవారం నాలుగోరోజు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ 163 జీవోను కాంట్రాక్టు కార్మికులందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీపీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. ఇతర ప్రాంతాల్లో గల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు కూడా ఉద్యమాన్ని విస్తరిస్తామని వారు హామీ ఇచ్చారు. కాగా 1104, 327, 1535, టీఎన్‌టీయుసీ, ఏఐటీయూసీ, సీఐటీయు, హెచ్-129, విద్యుత్‌శక్తి, బిఎంఎస్ కార్మిక సంఘాలు ఇక్కడి ఉద్యమానికి తమ పూర్తి మద్దతును ప్రకటించాయి.

### లింగబేధం లేకుండా చూడాలి: ఎంపిడిఓ

**విశాలాంధ్ర -మైలవరం :** తల్లిదండ్రులు లింగబేధం లేకుండా పిల్లలను పెంచాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మైలవరం లోని నాలుగు రోడ్ల కూడలి నుండి అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక రోజు సందర్బంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయం లో జరిగిన సమావేశం లో మాట్లాడుతు పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పలని కోరారు. మైలవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లా డుతు సమాజంలో మహిళలను గౌరవించడం, వారిని సమానత్వం తో చూడాలని అన్నారు. అనంతరం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీహరి మాట్లాడుతు తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 23 వరకు ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ రెడ్డి మరియు పలువురు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలగాలి: జెఎన్‌టియు ప్రిన్సిపల్

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** విద్యార్థులందరూ సత్ ప్రవర్తనతో మెలగాలని జెఎన్‌టియు ప్రిన్సిపల్ జీఎస్ఎస్ రాజు పేర్కొన్నారు. స్థానిక జెఎన్‌టియు కళాశాల లో శుక్రవారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓరి యంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2008వ సంవత్సరం వరకు జేఎన్టీయూ హైదరాబాద్ అనుబంధ కాలేజీగా ఉండేదన్నారు. 2008 ఆగస్టు నుండి జేఎన్టీయూ అనంతపురం కాలేజీకి అనుబంధ కాలేజీగా మారిందన్నారు. 2013 వ సంవత్సరం లో స్వయం ప్రతిపత్తి హొదా కలిగిన కాలేజీగా గుర్తింపు వచ్చిందన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్ రమణారెడ్డి ఆర్ 20 రెగ్యులేషన్స్ సిలబస్, కళాశాల క్రమశిక్షణ, ఇంజనీరింగ్ విద్యపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ ,మ్యాథమెటిక్స్ ,ఫిజిక్స్, కెమిస్ట్రీ హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు ,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పౌష్టికాహార కిట్లు పంపిణీ

**విశాలాంధ్ర-పులివెందుల:** సింహాద్రి పురం మండల కొవరం గుట్టపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయవ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఆసుపత్రి స్టాఫ్‌నర్సు కందుల చంద్రావతి సహకారంతో అందజేసిన కిట్లను డాక్టరు ప్రత్యూష చేతులమీదుగా అందజేశారు. క్షయవ్యాధి కలిగిన ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ప్రత్యూష తెలియజేశారు. కార్యక్రమంలో పులివెందుల టిబి యూనిట్ నాగ్లనాయక్, సూపర్‌వైజర్ నాగేంద్ర ప్రసాద్, ఎస్‌టిఎస్ కుమార్, ఎస్‌టిఎల్ఎస్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-లింగాల:** రైతులందరూ ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలు జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు అన్నారు. లింగాల మండలం పార్నపల్లె రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవా రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతుల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేశారన్నారు. నమో దు చేసిన పంటల వివరాలను రైతులకు ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తున్నా మన్నారు. ఆయా ఆర్‌బికెలకు రైతులు వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ అశోక్‌రెడ్డి, వ్యవసాయాధికారి రమేష్, కడప జేడీఏ కార్యాలయం ఏఓ నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొనారు.

### వ్యక్తిపై కత్తితో దాడి

**విశాలాంధ్ర - కమలాపురం :** మండ లం పరిధిలోని విభరాపురం గ్రామంలో పుత్త పెద్ద ఎల్లారెడ్డిపై అతన్ని సమీప బంధువు వరుసకు అల్లుడు అయ్యే శివప్రసాద్ రెడ్డి కత్తితో దాడి పాల్పడి నట్లు సమాచారం. గురువారం రాత్రి 2 గంటల సమయంలో హైదరాబాదు నుండి ద్విచక్ర వాహనంలో గ్రామానికి చేరు కున్న శివప్రసాద్ రెడ్డి పెద్ద ఎల్లారెడ్డి నివాసంలో ఇంట్లో ఉన్న నగదు బంగారం ఇవ్వాలంటూ లేదంటే చంపేస్తానని కత్తితో దాడి పాల్పడ్డారని స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు పెద్ద ఎల్లారెడ్డి కేకలు వేయడంతో పక్క రూమ్ లో ఉన్న ఆయన భార్య ఈ కేకలు విని రావడంతో ఆమె పైన కత్రతో దాడి చేయడం జరిగింది అన్నారు. ఈ కేకలు విని గ్రామస్తులు రావడంతో శివప్రసాద్ రెడ్డి పరారీలో ఉన్నారన్నారు ఘటనా స్థలానికి చేరుకొని ఎస్సైఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పెద్ద ఎల్లారెడ్డిని, ఆయన భార్యను వైద్యం కోసం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు. ప్రాణాపాయం లేదని తెలిపిన వైద్యులు తెలిపారని ఆయన బంధువులు తెలిపారు అన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ భవన్ ముట్టడి

**విశాలాంధ్ర-కడప రూరల్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ ముట్టడి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ చలో పార్ల మెంట్ మార్చుకో పిలుపునిచ్చారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాన్పత్ దగ్గరనుండి ర్యాలీ నిర్వహించారు. జంతర్ మంతర్ వద్ద పోలీసులకు ఏఐఎస్ఎఫ్ నాయకులు మధ్య తోపు లాట వాగ్వాదం జరిగింది. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ చేతుల్లో విద్యా వ్యవస్థను అప్ప జెప్పేందుకు మానుకొని విద్యా వ్యాపారాన్ని అరికట్టి పేదలకు విద్యను అందించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఎఐఎస్ఎఫ్ నాయకులు ఉద్యమాలకు సంసిద్ధం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.అశోక్, కడప నగర కార్యదర్శి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు శివ శంకర్, నాయకులు లక్ష్మణ్, శివ, ఈశ్వరయ్య, అనిల్ పాల్గొన్నారు.

### యర్రగుంట్ల విద్యార్థులకు రెండు స్వర్ణాలు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కడపలోని ఇండోర్ స్టేడి యంలో శుక్రవారం నిర్వహించిన వివిధ పోటీలలో ఎర్రగుంట్ల భవిత కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పోటీలలో సుమారు 300 మంది పాల్గొనగా ఎర్రగుంట్లకు చెందిన విద్యార్థు లు రెండు బంగారు పతకాలను సాధించడం విశేషం. జిల్లా సమగ్ర శిక్ష అధికారులు అంబవరం ప్రభాకర్‌రెడ్డి, కోఆర్డినేటర్ కేశవరెడ్డి, ఏడీ కృష్ణకిశోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కాగా పతకాలు సాధించిన ఎర్రగుంట్ల విద్యార్థులు వెంకటనాగచైతన్య, మహమ్మద్ ఇర్ఫాన్‌లను మండల విద్యాశాఖాధికారి సుబ్బారావుతో పాటు ఐఇఆర్‌పీ బి.రవికుమార్, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

### పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం నగరంలోని మాసాపేట తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రిమ్స్‌లోని రోగులకు, అల్‌షిఫా మానసిక కేంద్రంలోని అనాథలకు, మహావీర్ సర్కిల్లో ఉన్న పేదలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం క్యాండిల్ లైట్ సర్వీస్ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ తాళ్లూరి ఆదాము, పాస్టర్ అశోక్ వెస్లీ, వైకాపా నాయకులు బక్కా శ్యామ్‌లు మాట్లాడుతూ అందరి సహకారంతో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మానవుల పాపం పరిహార నిమిత్తం ఏసుక్రీస్తు ప్రభువు దివి నుంచి భువికి దిగివచ్చారన్నారు. ప్రతి ఒక్కరు బైబిలు గ్రంథంలోని అంశాలను నేర్చుకోవాలని, వాటిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు అజయ్, ప్రతాప్, కొండయ్య, విజయ్, సోనియా, ఏసన్న, సంఘ విశ్వాసులు పాల్గొని వాక్యం, పాటలు ద్వారా ప్రభువును కొనియాడారు.

### 150వ రోజు గడప గడప కార్యక్రమం
**ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన కౌన్సిలర్ ఇర్ఫాన్**

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** మున్సిపల్ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష ఆధ్వర్యంలో 150వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్ర మం పండుగలా జరిగింది. శుక్రవారం 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష ఆధ్వర్యంలో జరిగిన 150రోజు గడప గడప కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 41వార్డులలో గడప గడప కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష వార్డులో ముగుస్తుందన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందచేసి పథకాలు వివరాలు గురించి మహిళలు ఘనంగా చెప్పుకుంటున్నా రని అన్నారు. ప్రధానంగా వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ వార్డు ప్రజలలో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని తమ దృష్టికి సమస్యలను తీసుకురావడం, ఆయా సమస్యల పరిష్కరించడం ద్వారా వార్డు ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతులు సంతరించుకున్న వ్యక్తి అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలు మెచ్చిన నాయకునికి పరిపాలన సాగిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, కౌన్సిలర్లు కమాల్‌బాష, జీలాని, మన్నేసత్యం, కాకర్ల నాగశేశారెడ్డి, మీగడచంద్ర, శేఖర్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు వై.కుమార్‌రెడ్డి, పల్లా లక్ష్మీనారాయణ, రాయపురెడ్డి మల్లికార్జున ప్రసాద్, యాకోబు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### రైతుసంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**విశాలాంధ్ర-కొండాపురం:** ఆంధ్రప్రదేష్ రైతుసంఘం మండల నూతన కార్యవర్గం శుక్రవారం స్థానిక కార్యాలయం నందు సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రైతు సంఘం జిల్లా నాయకులు ఎంవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులుగా మనోహర్ బాబు, మండల అధ్యక్షులుగా జయంతు, ఉపాధ్యక్షులుగా అమర్‌నాథ్‌ఱెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వైవి సుదర్శ ఙరెడ్డి, సహాయకార్యదర్శులుగా మాధవరెడ్డి, నరేష్, కోశాధికారిగా ప్రభాకర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా వెంకటరాయప్ప నాయుడు, సుబ్బారెడ్డి, రామాంజినేయులు, జనార్ధన్‌నాయుడులను ఎన్నుకున్న ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్ముద్ది ఈశ్వరయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ముంపు వాసులు జిరాక్సులు ఇవ్వండి

**విశాలాంధ్ర-సింహాద్రిపురం :** మండలంలోని పైడిపాలెం ప్రాజెక్టు కింద ముంపునకు గురై నష్టపరిహారం పొందని భూ నిర్వాసితులు వారి యొక్క రేషన్, ఆధార్ కార్డులతోపాటు బ్యాంక్ పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను పైడిపాలెం సచివా లయ వీఆర్కు అందించాలని తహసీల్దార్ మహబూబాబాషా తెలిపారు. జమ్మలమడుగు ఆర్డీఓ


**KADAPA MUNICIPAL CORPORATION**
**AP 'e' Procurement Tender Notice**
**Tender Notice No's: 4731, 4763 to 4765/SAC/ATO/MCK, dated: 25-11-2022**

| S.No. | Name of the works | No. of works | Est Value (in Lakhs) |
|---|---|---|---|
| 01 | SAC Grant (Construction of Toilets), Desilting of drain | 4 | 54.00 |

2. Bid Document Download Start Date : 26-11-2022 @ 10.30 A.M
3. Bid Document Download End Date : 03-12-2022 @ 03.00 P.M (Desilting)
4. Bid Document Download End Date : 12-12-2022 @ 03.00 P.M (Toilets)
5. Price Bid Opening Date : 12-12-2022 @ 03.30 P.M (Toilets)

Further details can be seen at 'e' procurement market place in www.eprocurement.gov.in officer inviting bid Commissioner, Municipal Corporation of Kadapa, A.P. Phone. No. 08562-242293.

Commissioner
Municipal Corporation, Kadapa

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

## క్రమశిక్షణ, పట్టుదలతోనే లక్ష్యఛేదన

**విశాలాంధ్ర-గాలివీడు :** విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతోనే లక్ష్యాన్ని చేధించవచ్చని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్య,వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ పాటిస్తున్నారా అని విద్యార్థులను ఆడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఆవరణంలో కలియతిరుగుతూ ప్రహరీగోడ, నీటివసతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే సందర్శించినప్పుడు వారి దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామన్నారు.పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం జగన్ : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - మదనపల్లె :** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నా రని ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం 22వ వార్డు కౌన్సిలర్ షేక్ ముబీనా,వైకాపా నాయకులు సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజాసంకల్ప యాత్ర సందర్భంగా ప్రజల కష్టాలను నేరుగా చూసి,నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకొచ్చి,వాటిని సకాలంలో అమలు చేసి,వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. అనంతరం వార్డ్ కౌన్సిలర్ ముబీనా మాట్లాడుతూ ఎమ్మెల్యే నవాజ్ బాషా,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల సహకారంతో వార్డును అన్నివిధాల అభివృద్ధి చేయడం జరుగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్మన్ షమీం అస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ ఆజామ్, జింకా చలపతి, మునిసిపల్ కో-అప్షన్ సభ్యురాలు శారదా రెడ్డి,కౌన్సిలర్లు బి.ఏ ఖాజా, శ్రీనివాసులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మెట్రో బాబ్ జాన్ మరియు వార్డు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘన సన్మానం

**విశాలాంధ్ర-పీలేరు:** ఇటీవల హజ్ యాత్ర ముగించుకొని పీలేరు కు విచ్చేసిన పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా ను బిస్మిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేశ వల్లీ.పీలేరుగ్రామ పంచాయతీ కార్యాలయం నందుసర్పంచ్‌ను ఘనంగా సన్మానం చేశారు. బిస్మిల్లా. ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశ వల్లీ అధ్యర్యం లో. పీలేరు. బిస్మిల్లా ఆటో యూనియన్. పట్టణగౌరవ అధ్యక్షులు. హబీబ్. భాష, ఉమ్రాహజ్. యాత్రనుంచి వచ్చిన సందర్బంగా ఆటో యూనియన్ నాయకులు. దుస్సాలువ పూలహరములతో. ఘనంగా సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లోఆటో యూనియన్ రాష్ట్ర. అధ్యక్షులుబోదేశ వల్లీ,పట్టణ ఉపాధక్షులు సబ్బాయ్. వేంకటేష్. లవకుమార్. రాజేంద్ర. శీనా. నాగరాజ్. బొట్టు శీను. హరి. మస్తాన్. ప్రసాద్. నజీర్. అస్రాద్. బోదేశ. ఆటో డ్రైవర్ లు. పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు అనుమానాస్పద మృతి

**విశాలాంధ్ర -రాజంపేట:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లికు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు శవన సురేష్ నాయుడు (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇంట్లోని సంపులో పడి మృతి చెందారు. మృతుడి నుదిటి పైన, పెదవుల పై తీవ్ర గాయాలు వున్నాయి. మృతుడి శరీరంపై తీవ్ర గాయాలు వుండడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్యకు పాల్పడి వుంటారని మృతుడి తల్లి నిర్మాలాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ కి చెందిన కొందరితో తమకు భూములకు సంబంధించి వివాదం వుందని, తాము ఇంట్లో లేని సమయంలో కొట్టి చంపారని మృతుడి తల్లి నిర్మలాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి తల్లి నిర్మలాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.రాజంపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బత్యాల చెంగల్రాయుడుతో శవన సురేష్ నాయుడు నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు చురుగ్గా పనిచేసే వాడు. నిర్మలాదేవి తన అత్త పేరుతో వున్న భూములను గత 15 రోజుల క్రితం ఆన్ లైన్ చేయించుకొంది. ఈ భూములకు సంబంధించి అధికారపార్టీకి చెందిన వారితో శవన సురేష్ నాయుడుకు విబేదాలు వున్నాయి. ఇటీవల మృతుడు అధికార పార్టీ నాయకులకు భూములు ఇవ్వకుండా విక్రయించుకున్నారు. ఈ భూములను తమకు ఇవ్వలేదన్న ఆగ్రహంతోనే అధికారపార్టీ నాయకులు తమ కుమారుడిని చంపి వుంటారని అనుమానం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో శవన సురేష్ నాయుడు పై కేసులు పెట్టి భయపెట్టించారని నిర్మలాదేవి తెలిపారు. తాను ఇంట్లో లేని సమయంలో చెవిటి వాడైన శవన సురేష్ నాయుడును గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి సంపులో పడవేశారని రాజంపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారపార్టీకి చెందిన వారు కాని, మరేవరైనా చంపి వుంటారని ఆమె తెలిపారు. తాను ఇంట్లో వుండి వుంటే తన కుమారుడిని కాపాడుకునే దానిని భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ మేరకు మృతుడు తల్లి నిర్మలాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## లింగ వివక్షకు స్వస్థి పలుకుదాం

**విశాలాంధ్ర-నందలూరు ::** నందలూరు మండలం మండల పరిషత్ ప్రభుత్వ భవనాల సముదాయం శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లింగ వివక్షకు స్వస్థి చెబుదాం అనే కార్యక్రమం ఏపీఎం వసుంధర ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహించాయి. ఇందుకు ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో ఉదయ శంకర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లింగ వివక్షణ అనేది పురాతన మైన ఆలోచన నిరక్షరాశులలో ఎక్కువగా కనిపిస్తుంది . ఈనాడు మహిళలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించి పురుషులతో సమానంగా ఎదుగుతున్నారు. ప్రభుత్వం కూడా వారికి ఎన్నో ప్రోత్సాహక పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టి ఆదుకొని విజయవంతంగా ముందుకు సాగుతున్నారని, ఈనాటి చదువుకున్న మేధావులు లింగ వివక్షకు స్వస్థి చెప్పాలని ముందుకు రావడం హర్షనీయమన్నారు.

## నాడు-నేడుతో విద్యావ్యవస్థలు నూతన వరవడి

**విశాలాంధ్ర -రామాపురం :** జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు నేడు పథకంతో విద్యా వ్యవస్థలో నూతన వరుబడి వస్తుందని మాజీ శాసనసభ్యుడు గడిగోటు మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు రెడ్డివారిపల్లి అంగన్వాడి కేంద్రం నూతన భవనానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో నాడు నేడు పథకంతో దేశంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు నేడు విద్యావ్యవస్థలో పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు ఆహ్లాదకరమైన తరగతి గదులు నాడు నేడు పనుల్లో నాణ్యత తప్పకుండాపని పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కడిపల్లి మార్కెట్ చైర్మన్ విశ్వనాథ రెడ్డి మాజీ ఎంపీపీ మండల వైసిపి కన్వీనర్ జనార్ధన్ రెడ్డి ఎంపీటీసీ మౌలాలి వైఎస్ఆర్పిపి రాష్ట్ర విభాగ జనరల్ సెక్రెటరీ సూరం సుబ్బారెడ్డి డాక్టర్ రమణశివయ్య ఫయాజ్ ముబారక్ లక్ష్మీనారాయణ హాజరైలు అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోత్తిండ్లులో తాగునీటి కటకట

**విశాలాంధ్ర-కెవిపల్లి:**-కోత్తిండ్లు గ్రామంలోత్రాగునీటి కట కటనెలకొంది. గతరెండు సంవత్సరాలుగా వరుసగా వర్షాలు విపరీతంగా కురవడంతో ఎక్కడ కూడ నీటి సమస్య అనేదిలేదు. ఈనేపథ్యంలో కెవిపల్లి మండలంలోని మారుమూల ఆటవిక ప్రాంతమైన నూతన కాల్వ పంచాయతీ కోత్తిండు గ్రామంలో త్రాగునిటీకటకట నెలకొంది.ఈ ప్రాంతంలో 15ఇండ్లు మాత్రమే ఉన్నాయి. ఈగ్రామంలో 50మంది నివసిస్తున్నారు. ప్రభుత్వం తాగునీటి కొరకువేసినబోరు మరమ్మతుకు గురికావడమే కాకుండా తాగునీటికి వేసినపైపులు కూడ పగిలి పోయినాయి. గ్రామస్తులుసర్పంచ్ ను అడిగిన బడ్జెట్ లేదు, రాగానే చేస్తామని దాటావేయడం జరుగు తున్న దని తెలిపారు. ఇప్పటికైనా కోత్తిండ్లుగ్రామంలో త్రాగునిటీ కటకటలేకుండాదాహర్తిని తీర్చడానికి స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కోత్తిండు గ్రామంలో త్రాగునిటీ సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మీట్స్ కళాశాలలో మహిళలపై హింస నిర్మూలపై ర్యాలీ

**విశాలాంధ్ర -కురుబలకోట:** అంగళ్ళ లోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు మహిళలపై హింస నిర్మూలన కోసం ర్యాలీ ని నిర్వహించారు. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం రోజున ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణం లో మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా సి. మంజుల రెడ్డి, అథ్లెట్ మరియు జె. శైలజ, న్యాయవాది పాల్గొన్నారు. కార్యక్రమం లో సి. మంజుల రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 25 న మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవంను జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు మరియు బాలికలపై హింసను నిరోధించడానికి మరియు నిర్మూలించడానికి ఈ రోజును పాటిస్తారు. మరో అతిధి జె. శైలజ మాట్లాడుతూ మహిళలందరూ ఏకాం కావాలన్నారు. మహిళలపై హింస కు చట్టం లో ఎన్నో కఠినమైన శిక్షలు ఉన్నాయని విద్యార్థులు వాటి పై అవగాహన పెంచు కొని, ఇతరులకు తెలుయజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ అఖ్తర్, మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ కో ఆర్డినేటర్ సాహిద్, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం పేదల పాలిట వరం : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** సమక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేదల పాలిటవరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కోరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని పెద్దఓరంపాడు గ్రామ సచివాలయం పరిధిలోని బెస్తపల్లి హ్యాబిటేషన్ పరిధిలోని పాపిరెడ్డిపల్లి, వడ్డిపల్లి, హరిజనవాడ తదితర ప్రాంతాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి నేతృత్వంలో అనేక పథకాలు ప్రవేశపెట్టడం ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని సంతృప్తి పొందటం గొప్ప విషయమన్నారు. ప్రజల్లో వైసిపికి తరగని ఆదరణ లభిస్తుందన్నారు. ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, ఎంపిపి చీర్ల నాగమ్మ, వైసిపి స్టేట్ ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, ముక్కా మధుసూధన రెడ్డి, తాహశీల్దారు పీరుమున్ని, ఎండిఓ విజయరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ వైవి సుబ్రమణ్యం, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు జరుగు నారాయణరెడ్డి, అర్పణ, సుంకేసుల రఫీ, ఎపిఎం ఆర్ముగం, సర్పంచులు ఎంపీటీసీలు గ్రామసచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం జగన్ ఆశయానికి తూట్లు
## సచివాలయాలకు హాజరుకాని ఉద్యోగులు

**విశాలాంధ్ర - సుండుపల్లె :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాల యాలు దేవాల యా లుగా మారాలని ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి కన్న కలలు నీరు గారుతున్నాయి. ప్రతి గ్రామపంచా యతీలో ఒక సచివాలయం నిర్మిం చి ఆ సచివాలయంలో ఏడు మంది ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గ్రామ ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావాలన్న లక్ష్యంతో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉద్యోగు లు కేవలం ఆన్లైన్లో హాజరుకు మాత్రమే పరిమితం కావడం గమనర్హం. వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని జి రెడ్డివారి పల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో శుక్రవారం ఉదయం వెల్ఫేర్ అసిస్టెంట్ అజయ్ తప్ప మిగిలిన సిబ్బంది ఎవరు ఉదయం 11 గంటలు అయి నా సచివాలయాలకు హాజరు కాలేదు. అలాగే రైతు భరోసా కేంద్రానికి గత రెండు రోజుల నుండి కనీసం తాళాలు సైతం తీయడం లేదని గ్రామస్తులు రైతులు లబోదిబోమం టున్నారు. సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం జగనన్న ఆశయానికి తూట్లు పొడుస్తున్నాయని ప్రజలు బహిర్గతంగా చెబుతున్నారు. అలాగే తిమ్మసముద్రం సచివాల యం లో సర్వేయర్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తప్ప మిగిలిన ఉద్యోగులు ఎవరు హాజరు కాలేదు. లోపం వలన సచివాలయ ఉద్యోగులు ఈ విధంగా డుమ్మాలు కొడుతున్నారని జోరుగా విమర్శలు లేకపోలేదు. వివరణ నిమిత్తం మండల అభివృద్ధి శాఖ అధికారిని చేరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :** వార్డు సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని డిసిడిఓ మల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దిన్నెపాడు అనంతపురం లక్కిరెడ్డిపల్లి వార్డు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేటట్లు చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు సర్వే వాలంటీర్ ద్వారా చేయించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సచివాలయం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐటియుసి పాత్ర కీలకం

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** భారత దేశంలోని కార్మికుల సమస్యలు ఉద్యమాల ద్వారా పరిష్కరించడంలో ఏఐటీయుసి పాత్ర కీలకమని సాంబశివ, రాధాకృష్ణ పేర్కొన్నా రు. కేరళ రాష్ట్రంలోని అలప్పిలో డిసెంబర్ 16, 20 తేదీలలో జరిగే ఏఐటీయుసి 43 వ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం మంగంపేట ఏపీఎండిసి కార్యాలయ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కార్మిక కోడ్స్ ను కేంద్రం తుంగలో తొక్కేసిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కార్మికులకు ఇచ్చిన పిఆర్సి అరియర్స్ రికవరీని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గంగాధర్, మునిశేఖర్, లక్ష్మీనారాయణ, దినేష్, హరి, మణికంఠ, నాగార్జున, వాసు, విజయకృష్ణ, మహేష్ బాబు, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్, రాజా చారి, రమణారెడ్డి, నరసింహులు, బాలు తదితరులు పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు.

## విద్యార్థుల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను పెంపొదించాలి

**విశాలాంధ్ర-పీలేరు:** విద్యార్థుల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను పెంపొదిం చాలని కోర్స్ డైరెక్టర్ జీ. రంగనాధరెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ వారి ఆదేశముల మేరకు రాష్ట్రంలోని 10జిల్లాలలో పైలెట్ కార్యక్రమముగా 6 ,7, 8తరగతులనుబోధించే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణాకార్యక్రమ ములో భాగంగా పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జరిగిన పీలేరు,కే.వీ.పల్లి, కలకడ మండలములోని అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల గణితము,విజ్ఞాన శాస్త్రము, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణాకార్యక్రమము కోర్స్ డైరెక్టర్ జీ. రంగనాధరెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో జరిగింది. సుమారు మూడు సబ్జెక్ట్ ల్లో 250 మంది ఈశిక్షణలో పాల్గొన్నారు. వెనుకబడినవిద్యార్థుల్లోకనీసఅభ్యసన సామర్థ్యా లను పెంపొందించాలనివిద్యనైపుణ్యాలను,మెరుగైన విద్యను అందించేటట్లు గా ఈశిక్షణ ఉపయోగపడుతుందని శిక్షణ కోర్స్ డైరెక్టర్ అన్నారు. దీనికి రీసోర్స్ పర్స్ న్స్ గణితమునకు శ్రీరాములనాయుడు, విజ్ఞాన శాస్త్రమునకు సుధాకర్ ,సాంఘికశాస్త్రం అస్రు ఫున్నీసా రీసోర్స్ ను అందించారు. ఈకార్యక్రములో మూడు మండలాలలోని ఉపాధ్యాయులు, సీ.ఆర్ పీలు మురళీధర్ రాజు,నాగరాజ,అశోక్ మాధవి మొదలగువారు పాల్గొన్నారు.

## మనవతా విలువలు కలిగిఉండాలి

**విశాలాంధ్ర-రాయచోటి టౌన్:** మానవత విలువ లు కలిగిన జీవితంతోనే పరమా ర్థం వుందని రాయచోటి శాఖ మానవత చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరిలో మానవత విలువలు కలిగి ఉండాలన్నారు.ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందజేయలన్న సద్దుదేశంతోనే విశ్రాంత అధ్యాపకుడు రామచంద్ర రెడ్డి మానవత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారన్నారు.అందరి సహకారంతో ఆపదలో ఉన్నవారికి పలు రకాల సేవలు అందజేస్తున్నా మన్నారు. పాఠశాల నందు ఉత్తమ విద్యార్థులు జస్వితాంజలి, సోని యా, వర్శిత లకు మానవత సర్టిఫికెట్ల తో పాటు నగదు ప్రోత్సాహకా లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మానవత మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేసు, జిల్లా సెక్రెటరీ వెంకట్రామి రెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి,విశ్రాంత ఉపా ధ్యాయులుబిఎ నాగయ్య , సుబ్బారెడ్డి ,అబ్దుల్ కలాం యువకేరటం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు బయా రెడ్డిలు, ఫాతిమా, రాణిసుశీల,తరుణ,సావిత్రి,కళావతి,పల్లవి పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే సాధించలేని ఏదీలేదు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో కష్టపడి చదివితే సాధించలేని దంటు ఏది ఉండదని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పురుషోత్తం తెలిపారు. శుక్రవారం సంబేపల్లి ఆదర్శ పాఠశాలలను సందర్శించారు . పాఠశాల లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించి, సూచనలు సలహాలు ఇచ్చి మార్గనిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులతో, గ్రేడులతో ఉత్తీర్ణులవ్వాలని సూచించారు. అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగడానికి ప్రయత్నం చేయాలన్నారు.ఉపాధ్యాయుల డైరీలనూ, పాఠ్య ప్రణాళికలను పరిశీలించి తగు సూచనలిచ్చారు. ఫిర్యాదుల పెట్టెలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఎనర్జీ క్లబ్ , ఇంగ్లీషు భాష క్లబ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికితీసి వారిని బహుముఖ ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దినప్పుడే ఉపాధ్యాయు లకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం దేవుడిచ్చిన వరం

**విశాలాంధ్ర-సుండుపల్లె :** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ దేవలాల మిట్ట ప్రాంతంలో వెలసిన శివాలయంలో లక్ష్మీపతి కుటుంబీకులు అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సుమారు 40 రోజులు భక్తిశ్రద్ధలతో భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరించడం ప్రతి ఏటా సాంప్రదాయంగా వస్తుందని గురు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గం తెదేపా నేత సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతా రాణి, ఎంపీడీవో రామచంద్ర, పిఓపిఆర్డి రామచంద్ర రెడ్డిలకు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు చెన్నంశెట్టి వెంకటరమణ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం సంతోష దాయకం అన్నారు. శుక్రవారం రాత్రి చెన్నం శెట్టి పల్లెకు చెందిన పసుపులేటి నాగేశ్వర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు, శ్రీనాథ్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, రామాంజులు పాల్గొన్నారు.

## నాడు -నేడు పనులు మూడవ దశ పనులపై అవగాహన

**విశాలాంధ్ర-చిట్వేలి :** మండలానికి నాడు నేడు మూడవ దశ పనులు మంజూరు కావడం జరిగిందని ఎంఈఓ మహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ సభ్యులతో స్థానిక ఎంపీడీఓ సభభవనము నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో హైస్కూల్‌కు మూడవ విడత నాడు నేడు పనులను మంజూరుకావడం జరిగిందన్నారు. కావున నాడు నేడు పనులకు ప్రత్యేకంగా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చెయ్యాలని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలోనే పనులు నిర్వహిం చాలన్నారు. 11రకాల వసతులు మంచి నీరు మరుగు దొడ్లు అదనపు గదుల తదితర మౌలిక సదుపాయాలు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్ సిఆర్‌పిలు పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు మీదే నీరు...ఆపేదెవరు..!

**విశాలాంధ్ర - రామసముద్రం :** రోడ్డు మీదే తాగునీరు, మురు గునీరు ధారాళంగా ప్రవహిస్తోంది, దీన్ని ఆపేదెవరంటూ వాహన దారులు, పాదాచారులు పలువురు అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ఆర్.నడుం పల్లె పంచాయతీ,బల్లసముద్రం గ్రామంలోని దుస్థితి ఇది.పైగడ్డ బలసముద్రం మీదుగా ఆర్.నడుం పల్లెకు వెళ్లే రోడ్డులో ఎప్పుడు విద్యుత్ త్రిఫేస్ ఉన్న తాగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ ఉంటుంది. అంతేకాకుండా అక్కడే బట్టలు ఉతకడం మురుగునీరు ప్రవహిస్తూ ఉంటుంది.తాగునీరు వృధాగా పోవడంపై పలు విమర్శ లకు తావిస్తోంది. ఒకవైపు నీరు వృధా,మరొకవైపు రోడ్డు పాడవడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాటుసారా స్థావరాలపై నిఘా పెట్టాలి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె :** నాటు సారా స్థావరాలపై నిఘా పెట్టాలని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఆర్.బి రాజ్‌కమల్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాల యాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో ఏఎస్పి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ నాటు సారా స్థావరాలపై నిఘా పెట్టి సారాను అరికట్టాలన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా తరలిస్తున్నారని వాటిపైన ప్రత్యేకదృష్టి సారించి కేసును నమోదు చేయాలన్నారు. నాటుసారా అక్రమంగా తరలిస్తు దొరికిన వాహనాలను ఆయన సీజ్ చేసి కేసులు బనాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ విస్సీలత, ఎస్సై కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం వైయస్సార్ కాలనీ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని లక్ష్మీనరసయ్య 47 అక్కడకక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు .వివరాల్లోకెళ్తే దేవపట్ల గ్రామం వైయస్సార్ కాలనీకి చెందిన లక్ష్మీ నరసయ్య తెల్లవారుజామున నిద్రలేచి రోడ్డు దాటుకొని బహిర్భూమికి వెళుచుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు . మృతుడికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. లక్ష్మీ నరసయ్య పెయింట్ పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడని తెలిపారు .ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎస్ఎండి షరీఫ్ తెలిపారు.

## స్కిల్ హబ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో రాయచోటి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు డిసెంబర్ నెలలో నిర్వహించు స్కిల్ హబ్ సెంటర్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్త ఆలోచనా విధానంతో చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు స్కిల్ హబ్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిక్షణా కేంద్రంలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలప్ కు సంబంధించి ఇంటర్ పైబడి చదువుకొని 18 -25 సంవత్సరాల లోపు యువతి యువకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే హ్యాండ్ ఎంబ్రాయిడరీ కి సంబంధించి 5వ తరగతి పైబడి చదువుకున్న 18- 35 సంవత్సరాల మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

## రైతులను ముంచుతున్న టమోటా మండీ యాజమాన్యం

**విశాలాంధ్ర -పెద్దమండెం:** రైతుల కడుపు కొడుతున్న అధికారులు మరియు పాలకులు అన్నమయ్య జిల్లా పెద్దమండెం మండలం కంచర్ల టమోటా రైతులను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమితి సభ్యుడు మరియు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి టమోటా రైతు అబ్దుల్లాని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ రైతు ఒక ఎకరా టమోటా పంటకు రెండు లక్షలు మరియు రెండున్నర లక్ష వస్తుందని మూడు నెలలు కష్టాలు పడి పంట చేతికి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూసినా పంట చేతికి వచ్చే సమయంలో కేవలం టమోటా ధర అనేది తగ్గిపోవడం వలన దానికి తోడుగా అధికారులు మండీల వారితో లాలూచీపడి మండీల వారు వారి ఇష్టానుసారంగా రేటు పెడుతుంటే వారికి అధికారులు కొమ్ము కాస్తూ దీనిపై ఏ నిర్ణయం అనేది తీసుకోకుండా రైతులను కడుపు కొడుతున్నారని ఈ టమోటా సమస్యలపై గతంలో మూడుసార్లు పరిశీల చేయడం జరిగింది జిల్లా అధికారులు తెలియజేయడం జరిగింది. కాకపోతే అధికారులు నిమ్మకు నీరు ఎత్తే విధంగా వివరిస్తున్నారని ఈ విధముగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ ఈరోజు పెద్దమండెంలో మండలం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విధముగా ఈ అన్యాయాలను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని ఎడల రైతులతో కలిసి మరియు రైతు సంఘాలతో కలిసి ముందర ధర్నా చేయడం జరుగుతుంది ఇప్పటికైనా గమనించి ప్రభుత్వాలు కష్టపడుతున్న టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేనియెడల అధికారుల పైన గాని నాయకులపై గాని ఏది ఏమైనా కూడా రైతుల కోసం పోరాటం చేస్తామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీని సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - సుండుపల్లె :** రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీని రెడ్డి సామాజిక వర్గంలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిన్నమురెడ్డి గంగిరెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీ ఆదివారం ఎంసిఆర్ కళ్యాణ మండపం వేదికగా జయప్రదం చేయాలని కోరారు. రెడ్డి కమ్యూనిటీలో పేదలను గుర్తించి విద్యా వైద్యం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ అనేక రకాలుగా ఆదుకునేందుకు రెడ్డి కమ్యూనిటీ కృషి చేస్తుందని అలాగే మిగిలిన వెనకబడిన కులాల వారికి 20 శాతం పేదలను గుర్తించి చేయాలన్నదే రెడ్డి కమ్యూనిటీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అందరినీ కలుపుకొని ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై క్రమశిక్షణతో ముందుకు వెళ్లి రెడ్డి జాతి సమస్యల పట్ల అవగాహన పెంచుకొని రెడ్డి జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం అన్నివిదాల చేయూతనిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీని బలోపితం చేయాలని మిన్నంరెడ్డి గంగిరెడ్డి తెలిపారు.

## అభ్యసన అభివృద్ధిపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

**విశాలాంధ్ర - బి.కొత్తకోట :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేపట్టిన పథకాలలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం ఒకటి.తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,బి.కొత్తకోట పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం బి.కొత్తకోట,ములకలచెరువు,పెద్ద తిప్పసముద్రం మండలాలకు చెందిన ,6 ,7 మరియు 8 తరగతులకు గణితము,సామాన్య శాస్త్రము,సాంఘిక శాస్త్రము బోధించు ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణకు 170 మంది ఉపాధ్యాయులు,8 మంది రిసోర్స్ పర్సన్లు హాజరయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ ఖాన్,కోర్సు డైరెక్టర్ గా వ్యవహరించారు.మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్,పీటీఎం మండల విద్యాశాఖాధికారి నారాయణలు పాల్గొన్నారు.మదనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీవైఈఓ కృష్ణప్ప మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవాలని,బోధన,అభ్యసన సామర్థ్యాలను ఆధునీకరించుకొని,విద్యార్థులకు అర్థవంతంగా బోధించాలని,అభ్యసన సులభతరం చేయాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందేవిధంగా చూడాలని,విద్యాభివృద్ధే దేశాభివృద్ధి అని,ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని,ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## బీజేవైఎం రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా నిమ్మనపల్లి పురుషోత్తం

**విశాలాంధ్ర-పీలేరు:**-రాజంపేట పార్లమెంటు జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా నిమ్మనపల్లి పురుషోత్తం ను బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏ వి .సుబ్బారెడ్డి నియమించడం జరిగింది ఈ సందర్భంగా నిమ్మనపల్లి పురుషోత్తం మాట్లాడుతూ బీజేవైఎం రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షునిగా నన్ను నియమించిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సుబ్బారెడ్డి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కేతినేని సురేంద్రమోహన్ నా నియామకానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించినటువంటి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు నాగిగరెడ్డమ్మ కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి ఆనంద్ జిల్లా పార్టీ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ కలిగిన పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని నా యొక్క నియామకం ద్వారా మరొకసారి రుజువు చేయడం జరిగిందని బిజెపి పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడూ గౌరవం కల్పించడం జరుగుతుందని దానికి బిజెపి రాజంపేట యువమోర్చా అధ్యక్షుడి నియామకమే ప్రత్యక్ష నిదర్శనమని అంతేకాకుండా నేను గతంలో ఏబీవీపీ విద్యార్థి సంఘంలో అనేక సంవత్సరాలు విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయడం జరిగిందని అదనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాజంపేట పార్లమెంట్ బిజెపి జిల్లా కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని వీటన్నింటినీ గమనించిన భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రస్తుతం నాపై ఎంతో నమ్మకంతో భారతీయ జనతా యువమోర్చా రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని వారు అందరూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని ప్రజలకు సేవ చేయడం కోసం యువకులను అనేక మందిని ఉత్తేజపరుస్తూ పార్టీ ఎదుగుదలకు ఆ వంతుగా అహర్నిశం శ్రమించి పై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటానని తెలియజేయడం జరిగింది.

## దళారుల దందాను అరికట్టండి : సీపీఐ

**విశాలాంధ్ర-గాలివీడు :** జగనన్న గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఇసుక, సిమెంట్ పంపిణీలో దళారీల దందాను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో హౌసింగ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇసుక,సిమెంట్ స్టాక్ పాయింట్లను ఆయన సీపీఐ బృందంతో కలసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న ఒత్తిడితో కొందరు లబ్ధిదారులు ఇసుక,సిమెంట్ ప్రవేటుగా కొన్నప్పటికీ ప్రభుత్వం నుండి సరఫరా చేసినట్లుగా నమోదుచేసి స్టాక్ ను పక్కదారి పట్టించి సిబ్బంది దళారులతో కలసి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.అంతేగాక ఇసుక,సిమెంటు తీసుకోకున్నా బిల్లుల నుంచి నగదును జమ చేసుకోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఇంకా స్టాక్ పాయింట్ లో లోడింగ్ కోసం రు.300 జేసీబీ బాడుగ, ట్రాన్స్పోర్టింగ్ నిమిత్తం ట్రాక్టర్ కు రు.600 బాడుగల వసూళ్లతో లబ్ధిదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దీపక్,రఫీ, నరసింహనాయుడు, రామసుబ్బయ్య,షేక్ మహమ్మద్,అబీబ్ ఖాన్,ఎస్ఎండి అలీ, పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేయాలి

**- పంట నమోదు చేసుకున్న రైతులందరికీ ఫిజికల్ కాపీ అందజేయాలి - జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి**

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**రైతులు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించే దిశగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు నూతన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జిల్లా అగ్రికల్చర్ అడ్వైసరి బోర్డ్ చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్-2022 సంవత్సరానికి సంబంధించి పంట నమోదు వివరాలు 100% పూర్తి చేయడం జరిగిందన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులందరికీ ఎస్ఎంఎస్ లు పంపడంతో పాటు రైతు భరోసా కేంద్రాలలో ప్రతి రైతుకు పంట నమోదు వివరాలకు సంబంధించిన రసీదును అందజేయాలన్నారు. రైల్వేకోడూరు, మదనపల్లె ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతాలలో పండ్ల తోటలు మరింత అభివృద్ధి చెందే విధంగా రైతులకు తగిన మెలకువలు ఇవ్వాలన్నారు. రైతు బాగుంటే సమాజం బాగుంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాభి వృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఈ దిశగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రబీ సీజన్ లో భాగంగా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సబ్సిడీతో కూడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను, అందుబాటులో ఉంచాలన్నారు. పంటసాగు నుంచి దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల వారీగా ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటిని ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. రైతులు పశుగ్రాసంతో పాటు నవధాన్య పంటలను కలిపి పండించి వాటిని పశువులకు మేతగా ఉపయోగించాలన్నారు. ఇలా చేయడం వల్ల పాలల్లో వెన్న శాతం నాణ్యత పెరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులందరినీ ప్రోత్సహించి పశుగ్రాసంతో పాటు నవధాన్య పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలన్నీ ఈ సమావేశంలో పరిష్కరించడం జరిగిందని అదేవిధంగా ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నీ కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారులు, వివిధ శాఖలు హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను అమలు చేయాలి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** నాటి కార్మికుల హక్కులను అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమిస్తామని పోరాట కమిటీ అడ్వైజర్ షొడవరం శంకరయ్య డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని 12 (3) అగ్రిమెంట్ ప్రకారం ఫిబ్రవరి 4వ తేదీ నుండి ఇవ్వాలని శుక్రవారం ఏపిఎండిసి అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ముందు మూడవరోజు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ 1996 వ సంవత్సరంలోనే సమాన పనికి సమానువేతను ఇవ్వడం జరిగిందన్నారు. కార్మికులు ఎక్కడ పనిచేస్తే అక్కడ హెూదా కల్పించి స్కేల్ అమలు చేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి కార్మికులు కష్టపడి పనిచేసి లాభాల బాటలోకి తెచ్చారన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేసిన కార్మికులకు అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోరాట కమిటీ కన్వీనర్ ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలన్నారు. కార్మికులు కష్టపడి శ్రమటోడ్చి సంస్థను లాభాల బాటలోకి తెచ్చినప్పుడు కార్మికులకు ఇవ్వాల్సిన వివిధ అలవెన్సులు పదోన్నతులు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ ఎందుకు చేయరని సంస్థ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. లేని పక్షంలో కార్మికులకు అండగా నిలబడి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తదితరులు భోజన విరామ సమయంలో పాల్గొని నిరసన తెలిపిన వారిలో ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం పరిహాసమైంది:గాజుల ఖాదర్ బాషా

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసమయిందని జగన్ రెడ్డి పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థం మారిపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ఎన్నో ఏళ్ళు కష్టపడి ఫ్రీడమ్ ఫైటర్స్ నిర్మించిన వ్యవస్థలను నేడు పొలిటికల్ చీటర్ జగన్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారన్నారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాలరాశి అనైతికమైన అ ప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతుకను అణిచివేయాలని వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు జగన్ పాలనలో హింస రాజ్యాంగ విధానంగా మారిందన్నారు. ఎమర్జెన్సీ తలపిస్తున్న పోలీసులు బీహార్ కన్నా ఏపీలోనే అక్రమ నిర్బంధాలు ఎక్కువయ్యాయని పోలీసులు చట్ట నిబంధనలను అనుసరించడం లేదన్నారు. పోలీసుల తీరుతో రాష్ట్రంలో రూల్ ఆఫ్ ల అమలు కావడం లేదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు వైసీపీ పేటీఎం బ్యాచ్ తో సహా న్యాయ వ్యవస్థ పై పగడ్బందీగా దాడులు చేస్తూనే ఉన్నారన్నారు. హైకోర్టు న్యాయవాదులను దూషిస్తే వారే పిటిషన్ వేసుకోవాల్సిన పరిస్థితి ఇలాంటి స్థితి ఎన్నడూ లేదన్నారు. న్యాయ వ్యవస్థ పై నమ్మకం లేకపోతే పార్లమెంటుకు వెళ్లి ఏపీ హైకోర్టు మూసివేయమని అడగండి అని న్యాయవాదులు వాపోయారంటే ఎంతటి రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతుందని అర్థం చేసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఆరోపణలు చేస్తూ సాక్షాత్తు ముఖ్యమంత్రి లేఖ రాయడం దేశ చరిత్రలో మొట్టమొదటి సారన్నారు. ఆంధ్రప్రదేశ్లో పోలీసులు పౌరులను అక్రమంగా ఎత్తుకెళ్లడం నిర్బంధించడం ప్రభుత్వంలో ఉన్న పెద్దలు రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేయడం ప్రభుత్వ భూములను ఆస్తులను అమ్మేయలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం లాంటి సంఘటనలు చూసిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉన్నది అనే విషయం స్టేట్ టెర్రరిజం నడుస్తుందని అన్నారు. నేడు రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాల రాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు రాజధాని కోసం తన భూములను త్యాగం చేసిన రైతులపై దాడి చేసి దళిత రైతుల చేతులకు బేడీలు వేసి తీవ్రవాదుల కింద లాకెళ్తున్నారంటే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉన్నది ఇదేం కర్మ అని ప్రతి నోటా వినిపిస్తున్న మాట ఇదే అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి నర్సారెడ్డి మండల రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ఐ టి డి పి పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ జావీద్, టిడిపి నాయకులు ఖలీల్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ బి స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**- ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నా స్పందించని అధికారులు - సిపిఐ నాయకులు క్రిష్ణప్ప,శ్రీనివాస్ గౌడలు ఆరోపణ**

**విశాలాంధ్ర - మదనపల్లె :** మండలంలోని తట్టివారి పల్లి పంచాయతీ,దేవత నగర్ తిరుపతి రహదారి పక్కన నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప,నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవత నగర్ ప్రాంతంలో 120 అడుగులు స్థలాన్ని రహదారికి కేటాయించారని,కానీ ఆప్రాంతంలో కొంతమంది భూ కబ్జాదారులు ఆర్ అండ్ బీ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేసి బాడుగలకు ఇస్తున్నారన్నారు.120 అడుగులు వెడల్పు రోడ్డుకు స్థలం ఉన్నా అది కబ్జాలకు గురై రోడ్డు కుదించకపోయిందని,ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.రహదారి స్థలం ఆక్రమణకు గురవుతున్నా,రెవెన్యూ అధికారులు గాని,ఆర్ అండ్ బి అధికారులుగాని ఏమాత్రం స్పందించిన పరిస్థితి లేదన్నారు.వంకలు వాగులు,ఆఖరుకు రహదారుల స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు స్పందించడం లేదంటే ఎంత మొత్తానికి అమ్ముడుపోతున్నారో అని అనుమానం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి,రోడ్డును వెడల్పు చేయాలని,కబ్జాదారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్దయెత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.మురళి,రెడ్డి,బాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్, కమ్యూనికేషన్ , మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ పి . సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం ,కృషి ,పట్టుదల ధనాత్మక ఆలోచన, చేయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధి తో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూ స్కిల్స్ మరియు తరచుగా ఇంటర్వ్యూ సమయంలో ఎదురయ్యే ప్రశ్నలు మరియు వాటికి సమాధానాలు పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ %వీ%.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తలారి మంజునాథ్ జన్మదిన వేడుకలు

**పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు హాజరు**

**విశాలాంధ్ర-మదనపల్లి:** రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి తలారి మంజునాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకలు పిటీఎం మండలంలోని పులికల్లులో తన స్వగృహం నందు మదనపల్లి, తంబలపల్లి, హిందూపురం, టిడిపి కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో చెప్పట్టారు. ఈ జన్మదిన వేడుకలకు మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే దోమ్మలపాటి రమేష్ యువత, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తలారి మంజునాథ్ టీం లతో 200మంది పైగా తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి కార్యకర్తలు, నాయకులచే ఏర్పాటుచేసిన కేక్ను ముఖ్యఅతిథిగా హాజరైన హిందూపురం పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ సమక్షంలో తలారి మంజునాథ్ కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. అనంతరం తలారి మంజునాథకు అంబికా లక్ష్మీనారాయణ విలువైన ఒక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికా నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడిగా తలారి మంజునాథ్ పేరు ప్రఖ్యాతలు పొందడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మి దేవమ్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు కువైట్ శంకర్, టీఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్, ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి ,బాలకృష్ణారెడ్డి,షేక్ అయూబ్ భాషా లతో పాటు టిడిపి కార్యకర్తలు, నాయకులు ,తదితరులు హాజరయ్యారు.

## మామిడిలో సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె :** మామిడిలో నవంబర్ డిసెంబర్ మాసాలలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చు అని ఉద్యాన శాఖ అధికారి నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం దప్పేపల్లి గ్రామంలో మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకోవాలన్నారు నవంబర్ వాసంలో మామిడి చెట్లకు ఎరువులు నీరు సమృద్ధిగా పెడితే పోత వస్తుందన్నారు. ఈ పూతదశలో తేనె బంక పురుగును నివారించుకుంటే పూత రాలకుండా కాయలు నిలబడతాయన్నారు. ప్రతి రైతు మనసుకు కూడా చేయడం ఆశించవచ్చని దీనికి సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర అధికారులు రైతులు పాల్గొన్నారు.

## అఘామొహిద్దీన్ టీడీపీలోకా, వైసీపీ లోకా

**విశాలాంధ్ర-పీలేరు:** కాంగ్రెస్ పార్టీ కి,సభ్యత్వానికి అఘామొహిద్దీన్ రాజీనామాచేయడంతోవిశాలాంధ్ర ఆయన్ను సంప్రదించింది ఈ సందర్బంగా అఘామొహిద్దీన్ విశాలాంధ్రతో చరవాణి ద్వారా మాటలాడుతు రెండురోజుల్లో తన కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.తానుకాంగ్రెస్ పార్టీబలోపేతానికి ఎంతోకృషి చేశానని,2019సార్వత్రికఎన్నికలలో వైసీపీ, టీడీపీ ప్రధాన హేమాహేమీల ప్రత్యర్థులపై గట్టిగా పోటీఇవ్వడం జరిగిందని, ఆ ఎన్నికలలో పీలేరు నియోజకవర్గం ప్రజలుతాను ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా స్థాయిలో అత్యధిక ఓట్లు సాధించిన మొదటి వ్యక్తిగాను, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మూడో వ్యక్తిగాను సాధించిన ఘనత, తమకు కలదని పేర్కొన్నారు. ప్రస్తుతం టీడీపీలోకా, వైసీపీలోకా,విశాలాంధ్ర వేసిన ప్రశ్నకు ఇరువురు పార్టీలు తమకుసంప్రదింపులు చేస్తున్నారనిఏపార్టీలోచేరలో రెండు రోజుల తరువాత చెపుతమని అఘామొహిద్దీన్ అన్నారు. ఇదిఇలా ఉండగా కాంగ్రెస్ ఢిల్లీపెద్దలు కలసి మంచి నిర్ణయం తీసుకొని తగిన ప్రాధన్యత ఉంటుందని,అందాకాఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని తెలిపినట్లు తెలిసింది.

## శ్రీకాంత్ రెడ్డికి కత్తార్ దేశంలో అపూర్వ స్వాగతం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** కత్తార్ దేశంలో జరుగుచున్న ప్రపంచ ఫుట్ బాల్ (ఫిఫా వరల్డ్ కప్) పోటీలను వీక్షించడానికి వెళ్లిన వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటిఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి ని అక్కడి తెలుగు సంఘాలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా, ఆత్మీయంగా ఆహ్వానించారు.పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రూ 220 బిలియన్ డాలర్ల ఖర్చుతో ప్రపంచ ఫుట్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నారని, కత్తార్ దేశమంతా ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. పోటీల నిర్వహణకు నిర్మించిన ఏడు స్టేడియాల నిర్మాణ పనులలోనూ,కత్తార్ నగర టౌన్ షిప్ లలోనూ, అత్యాధునిక రహదారుల నిర్మాణాలలోనూ , దుబాయికి ధీటుగా నిర్మించడంలో ఇంజనీర్లుగా, మేస్త్రీలుగా, వివిధ పనులలో మన తెలుగు వారు అందించిన సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. తెలుగువారికి ఏ కష్టం వచ్చినా తెలుగుఅసోసియేషన్ అండగా నిలబడుతుం డడం ప్రశంసనీయమన్నారు. ఏ పి ఎన్ ఆర్ టి ఎస్ (ఆంధ్ర ప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ)ద్వారా రాయచోటి ప్రాంతంలో స్కిల్ డెవలప్ మెంట్ అభివృద్ధికి సహకరిస్తామని ఆ ప్రతినిధులు తెలిపారని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక్కడ కత్తార్ కు సంబందించిన అన్ని ఏర్పాట్లులో శ్రీకాంత్ రెడ్డి కి ప్రముఖ వ్యాపారవేత్త, సంబేపల్లె మండల వాసి అశోక్ రాజు తోడుగా వున్నారు.

## రోడ్లపై వరి నాట్లు వేస్తూ నిరసన

**విశాలాంధ్ర -రాజంపేట:** పట్టణ కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో రోడ్లు అధ్వానంగా ఉన్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో 16వ వార్డు మరియు రాజు స్కూలు వెనకవైపునున్న రోడ్లు మున్సిపాలిటీలో ఇతర ప్రాంతాల్లో అధ్వాన స్థితిలో ఉన్న కారణంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో వరి నాట్లు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో ఎన్నికలు లేని కారణంగా అభివృద్ధి జరగలేదని అనుకున్నాము ఇప్పుడు ఎన్నికలు జరిగి సంవత్సరం కాలం పూర్తయి సంబరాలు పూర్తి చేసుకున్న ప్రధాన వీధుల్లో కూడా రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయంటే ఇది మున్సిపాలిటీకి ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. రాజంపేట మున్సిపాలిటీలో ఉందని స్కూల్ కి వెళ్లే పిల్లలు, వృద్ధులు రోడ్ల గుండా వెళ్తూ నిత్యం జారి పడుతున్నారు అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభద్ర, బిజెపి సీనియర్ నాయకులు గాదెల శ్రీనివాసులు, సునీత, సుజాత స్థానిక ప్రజలు మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.